

"లేచిపోయింది"
గంగాధర్
జహార్

ఊహించని సంఘటన లెన్నో జీవితంలో ఎదురవచ్చు. అప్పుడు ఈ ఆదర్శాలు, ప్రేమలూ ఉండవు. జీవితం మనం అనుకొన్నంత సులభంకాదు."

"మేము అన్ని విషయాలూ ఆలోచించుకున్నాము" జోసెఫ్ ధృఢనిశ్చయంతో జవాబిచ్చాడు. మా యిద్దరికి సావిత్రి తల్లిదండ్రులంగీకరించరని తెలుసు. సావిత్రి నన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నది. నాతోపాటు అన్ని చిక్కులు ఎదుర్కొనటానికి తాను ఎప్పుడూ సిద్దమే. నాకోసం సర్వం త్యాగం చేస్తానన్నది. నేనుకూడా సావిత్రిని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సావిత్రికోసం ఏమైనా చేస్తాను. ఉద్రేకంలో విచక్షణాజ్ఞానంలేకుండా తొందరపడుతున్నామని అనుకోకు. మాది పవిత్రమైన ప్రేమ" అని అన్నాడు.

మరునటి రోజు మధ్యాహ్నం రాధకోసం సావిత్రి వచ్చింది. "సావిత్రీ! జోసఫ్ నాకన్ని సంగతులు చెప్పాడు. మీ అంతరంగిక విషయంలో కలుగజేసుకుంటున్నానని అనుకోకుండా ఉంటే ఒక విషయం అడుగుతాను. మా రాధయెంతో నువ్వుకూడా అంతే జోసఫ్ నాకు స్నేహితుడు, నీవు మారాధ స్నేహితురాలవు. అందుకని మీ విషయంలో మాకూ కొంత బాధ్యత ఉంది. మీ మంచిని కోరేవాళ్లల్లో నేను ముఖ్యుణ్ణి. నీవు బాగా ఆలోచించక త్వరపడుతున్నావనే నేను అనుకుంటున్నాను. జోసఫ్ మంచివాడే. నిన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్న మాటకూడా నిజమే. ముఖ్యంగా ఒక విషయం ఆలోచించు. ఇందుకు మీవాళ్లు ఒప్పుకోరు. వారిని ఎదిరించి, చేసుకోవాలి. ఫలితంగా మీకు సంఘంలో కలగబోయే స్థానంగురించి వూహించు. ఆత్మనిగ్రహం లేక జరిగినదానికి పశ్చాత్తాపపడితే జీవితాంతంనరకం అనుభవించాలి. చేతులుకాలిన తరువాత ఆకులు పట్టుకుంటే లాభం ఉండదు. ఇది తప్పితే గమ్యస్థానం చేరుకోలేరు. బాగా ఆలోచించు. మీవాళ్లు నీముఖం చూడరు. శరీరంలో వేడి, ఉద్రేకం తగ్గిన తర్వాత చేసిన తప్పిదమేమిటో అర్థం అవుతుంది.

నేను చెప్పినదంతా శ్రద్ధగా ఆలకించి జవాబిచ్చింది. "కాదండి నేను జోసఫ్‌ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నేను అన్నీ ఆలోచించే నిర్ణయించుకున్నాను. మావాళ్లు ఒప్పుకోరని నాకుతెలుసు. కాని జీవితంలో జోసఫ్‌ను తప్ప యింకొకరికి నా హృదయంలో స్థానమివ్వలేను. అందుకు ఏ త్యాగం చేయటానికయినా, ఎన్నికష్టాల నెదుర్కొనటానికయినా నేను సిద్ధమే".

ఇక నేనేం మాట్లాడలేకపోయాను. వారంతటి ధృఢసంకల్పంతో ప్రేమించుకుని, ఒక నిశ్చయానికి వచ్చిన తరువాత నేను అంతరాయం కలిగించడం సమంజసం కాదనుకున్నాను.

నా చదువయిపోయి, ఉద్యోగంలోచేరి విశాఖపట్నం వచ్చేశాను. నేను వచ్చిన మూడోనెలకు జోసఫ్ దగ్గరనుండి ఉత్తరము వచ్చింది.

సావిత్రి తల్లిదండ్రి సావిత్రికి పెళ్లిచేయాలని అనుకుంటున్నారట. తను మునిసిపాలిటిలో చిన్న ఉద్యోగంలో చేరాడట. సాధ్యమైనంత త్వరలో పెళ్లిచేసుకోవాలనుకొంటున్నానని వ్రాశాడు.

నేను రెండు రోజులు సెలవుచూసుకుని వెళ్లి

# లేచిపోయింది

రావాలని అనుకుంటున్నాను. ఒకరోజు హఠాత్తుగా జోసఫ్ సావిత్రి ప్రత్యక్షమయ్యారు. విషయమేమిటో అర్థం అయింది. తను పెళ్లిచేసుకోబోతున్నట్లూ తనకోసం ప్రయత్నించవద్దని ఉత్తరం వ్రాసిపెట్టి వచ్చేసిందట.

రెండవరోజు నాకుతెలిసిన కొద్దిమంది స్నేహితులతో సింహాచలం వెళ్లి, దేవుని సమక్షంలో సావిత్రి జోసెఫ్‌ల వివాహం అతి నిరాడంబరంగా జరిగింది.

నాలుగురోజులు సావిత్రి జోసఫ్‌లు విశాఖలోనే గడిపారు. సాధ్యమైనంత త్వరగా వేరేవూరు ట్రాన్సఫర్ చేయించుకోమని జోసఫ్‌కు సలహాయిచ్చి స్టేషనుకు వెళ్లి వాళ్లను బండి ఎక్కించాను.

వారంరోజుల తరువాత అకస్మాత్తుగా జోసఫ్ నుండి 'స్టార్ట్ యిమీడియట్లీ' అని టెలిగ్రాం. వచ్చింది. ఏం జరిగిందో వూహించలేకపోయాను. వెంటనే బయలుదేరాను.

నేను వెళ్లేటప్పటికి జోసఫ్ ఒక్కడే ఉన్నాడు. ఎందుకో మనిషి చాలా నీరసించిపోయాడు. దవడలు పీక్కుపోయి, ఎముకలు కనపడ్తూ జీవకళలేకుండా ఉన్నాడు.

నూతిలోనుండి మాటలు వస్తున్నట్లు అతి బలహీనంగా చెప్పాడు. రెండు రోజులక్రితం సావిత్రి నాన్నగారు వచ్చి సావిత్రి తల్లికి చాలా సీరియస్‌గా ఉందనిచెప్పి సావిత్రికి పిల్చుకొని వెళ్ళారట. విన్నటిదినం వీడు వాళ్లింటికి వెళ్లితే, వాళ్లింటో చాలా భీభత్సంగా ఉన్నదట. సావిత్రి అక్క మరికొంత మంది చుట్టాలూ సావిత్రిని అనేక రకాల ఒత్తిడి చేశారట. మిగిలిన పిల్లలకు పెళ్లిళ్లు కావని, వారి కుటుంబం తిరిగి తలెత్తుకొని తిరగదని, జరిగిన విషయం ప్రచారం కాకముందే, సావిత్రిని వాళ్లక్కగారి వూరు తీసుకుని వెళ్లి వేరే పెళ్లి చేయటానికి నిశ్చయించారట. జోసఫ్‌ను వాళ్లు అనేకరకాలుగా బతిమాలి వారి వంశ మర్యాదను కాపాడ్టంకోసం సావిత్రి ఆశ వదులుకొని, జరిగినది మర్చిపోతే నష్టపరిహారంగా కొంత డబ్బిస్తామని అన్నారట.

"అయితే సావిత్రి ఏమన్నది?" అని అడిగాను. సావిత్రి ఎటూ జవాబివ్వలేదు. నేను తరచి అడిగితే, తన్ను మర్చిపొమ్మని, తనవాళ్లు చెప్పినట్లు వింటానికే నిశ్చయించుకొన్నట్లు అన్నదట. జరిగినదాన్ని మర్చిపోవటానికి యిరువురం ప్రయత్నిద్దామన్నదట. ఇక వీడక్కడ ఉండలేక తిరిగివచ్చి నాకు వైరిచ్చాడు.

నేనేం చేయాలో పాలుపోలేదు. వాడికెట్లాధైర్యం చెప్పాలో అర్థంకాలేదు. అంత ధైర్యంతో చేసుకున్న సావిత్రి అంత త్వరగా యెట్లా మారిపోయిందో వూహించలేకపోయాను. జీవితంలో ఇటువంటి సంఘటనలు జరుగుతయ్యని నేను అనుకోలేదు.


నేనొకసారి సావిత్రిని, సావిత్రి నాన్నగార్ని కలుసుకుని అన్ని విషయాలు మాట్లాడ్తానని వాడికి ధైర్యం చెప్పి వచ్చేశాను.

"లాభంలేదురా సావిత్రి నాతో గట్టిగా చెప్పింది. వాళ్లంతా ఎంత కట్నమైనా యిచ్చి వేరేచేయటానికి నిశ్చయించారు" అని అన్నారు.

రాత్రంతా పరిపరివిధాల ఆలోచించాను. ఇట్లా జరగటానికి నేనుకూడా బాధ్యుణ్ణి. దీని పర్యవసానం ఎట్లా అవుతుందో అంతుపట్టలేదు. డబ్బెంతయినా చేస్తుంది. సావిత్రికి వేరే పెళ్లిచేస్తే జోసఫ్ గతి ఏమిటి? వాడు సావిత్రిని మర్చిపోగలడా? ఆలోచనలతో రాత్రంతా సతమతమయ్యాను.

తెల్లగా తెల్లవారలేదు. అప్పుడే మగతగా నిద్ర పడుతున్నది. జోసఫ్ యింటిప్రక్క వాళ్లబ్బాయి నాకోసం పరుగెత్తుకొని వచ్చాడు ఒగర్చుకుంటూ. విషయమేమిటోచెప్పలేకపోతున్నాడు. ఏదో ఆపదసూచన

60 వ పేజీచూడండి



"ఎంత ఘాటు ప్రేమయో!"

నాగుండెదడ ఎక్కువైంది. చొక్కా వేసుకుని పరుగెత్తాను.

జోసెఫ్ ఇంటిముందర చాలామంది పోగయి ఉన్నారు. త్రోసుకొని లోపలకు వెళ్ళాను. ఆ దృశ్యం చూస్తూనే నిశ్చేష్టుణ్ణయ్యాను. జోసెఫ్ గదిలో మధ్యగా వ్రేలాడుతున్నాడు. నాలుక బయటకు పీక్కుని వచ్చింది. కనుగుడ్లు బయటకు వెళ్ళుకునివచ్చి భయంకరంగా ఉన్నాడు. నాగుండె ఒక్కసారి ఆగిపోయినట్లయింది. నిలబడలేక పోయాను. గిర్రున తిరిగి పడిపోయాను.

తన చావుకు కారణం ఎవరూకాదని, తను బుద్ధిపూర్వకంగానే ఆత్మహత్య చేసుకుంటున్నానని వ్రాసిన చీటి వాడి జేబులో దొరికింది.

ఇక జరుగవలసిన కార్యక్రమంతా జరిగిపోయింది. ఆ రెండు రోజులు దీన్నిగురించి కొండగొడవగానే ఉంది. తలా ఒక రకంగా అనుకున్నారు. ఆ రోజు రాత్రి సావిత్రి వాళ్ళు ఇంటికి తాళంవేసి ఎక్కడికో వెళ్ళిపోయారు.

కాలం ఎవ్వరికోసం ఆగదు. నేను విశాఖపట్నం వచ్చేశాను. జోసెఫ్ గురించి వ్రాసిన గొడవంతా కాలప్రవాహంలో కలిసిపోయింది. కొన్నిరోజులకు అంతా మర్చిపోయారు. నేనుమాత్రం ఆ భయంకర దృశ్యాన్ని మర్చిపోలేకపోయాను. తల్చుకుండేప్పుడల్లా ఒళ్లంతా భయంతో జలదరించేది. రాత్రింబగళ్ళు కళ్ళకు కట్టినట్లు ఆ దృశ్యం అగుపడుతుండేది.

నాలుగు నెలలకనుకుంటాను మైసూరులో సావిత్రిని ఎవరో పెద్ద ఇంజనీరుకు బోలెడు కట్నం ఇచ్చి పెళ్ళిచేసినట్లు విన్నాను. ఊహించినదే కాబట్టి కాబట్టి ఆ విషయం విని నేనంతగా ఆశ్చర్యపడలేదు.

మెదడంతా నేడెక్కిపోయింది. తిరిగి బాహ్య ప్రపంచంలోకొచ్చేసరికి [illegible]మాలలా చీకట్లు అలుముకుంటున్నాయి. ఒళ్ళోనుండి పుస్తకం జారి ఎప్పుడు క్రిందపడిందో తెలియదు. కళ్ళనుండి రెండుకన్నీటి బొట్లు జారిపడ్డాయి. ఎవ్వరూ చూడకుండా తుడుచుకున్నాను. మనసంతా వికలమైంది.

"ఏరా అట్లా పడుకొన్నావు" అని రామం వచ్చాడు. అలసటగా ఉంటే పడుకొన్నానని చెప్పి, ఇందాక మీ ఇంటికి కొత్తామె వచ్చింది నీకు తెలుసా? అని అడిగాను.

"ఆమె పేరు సావిత్రి. మాకు కొద్దిగా దూరపు చుట్టంలే. ఆమెభర్త పెద్ద ఇంజనీరు. పెళ్ళికి పూర్వం ఆమెకొక పెద్ద కథతో సంబంధమున్నట్లు చెప్పుకుంటారు. నీకేమయినా తెలుసా" అని అడిగాడు.

ఇదివరకు చూసినట్లు జ్ఞాపకం అని సమర్థించుకున్నాను.

ఆరాత్రంతా నిద్రపట్టలేదు. మనసంతా అల్లకల్లోలంగా ఉంది. జోసెఫ్ సావిత్రిలగురించి ఆలోచిస్తూ నిద్రపట్టక ప్రక్కమీద పొర్లసాగాను.

ప్రక్కగదిలో అస్పష్టంగా మాటలు వినపడ్డాయి. ఎవరో ఏడుస్తున్నారు. మరెవరో అనునయిస్తూ ఏదో అంటున్నారు. శ్రద్ధగా ఆలకించసాగాను. వారు రామం శశిలని పోల్చుకోవటానికి ఎక్కువసేపు పట్టలేదు. శశి ఎందుకు ఏడుస్తుందో

# లేచిపోయింది

—1వ పేజీ తరువాయి

నని ఆత్రుత ఎక్కువై ఇంకా శ్రద్ధగా ఆలకించసాగాను.

"మా వంశం, పరువు, మర్యాదనుచూసే బాధ్యత నీకూ ఉంది. లోకం ఇంతవరకు మా వంశాన్ని వేలెత్తిచూపలేదు." రామం గొంతు స్పష్టంగా వినపడసాగింది. "అతను మంచివాడు. యోగ్యుడు అని నాకూ తెలుసు. కాని కులం. ఇప్పుడు అన్ని ఏర్పాట్లు జరిగిపోయినై. ఇంక ఏంచెయ్యటానికి నేను అశక్తుణ్ణి. వెళ్లి నన్నర్థంచేసుకో. నీసుఖమే నాకు కావలసింది. క్రమేపి నీవు అతన్ని మర్చిపోతావు. అతనూ నిన్ను మర్చిపోతాడు. కుల మతాలను పాటించకుండావుండేందుకు మనదేశం ఇంకా అంతటి అభ్యున్నతిని సాధించలేదు." రామం ఆగాడు.

తరువాత శశినుండి ఎటువంటి సమాధానం రాలేదు. కాని వెక్కి వెక్కి ఏడుస్తున్నట్లు విన్నాను.

విషయమేమిటో కొంతవరకు అవగాహనమైంది. ఎక్కడచూసిన ఇవే సమస్యలు. శశి

వధువు తండ్రి: ఏం పేరయ్యగారూ! మా అమ్మాయికి వరుడు కావాలని చెప్పాను. ఏం చేశారు?

పేరయ్య: ఏమోనండీ! ఇరవై ఏళ్ళ వాడు దొరకలేదు. అంతగా కావాలంటే, పదేళ్ళ వాళ్లిద్దరు దొరుకుతారు.

లక్ష్మి (హైదరాబాద్)

ఎందుకట్లా ఉన్నదో ఇప్పుడు నాకర్థమైంది. ఇక ఆలోచించలేకపోయాను. ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు.

* * *

ఆ పగలల్లా నాకేం తోచలేదు. రామం పనుల మీద తిరుగుతూవుండిపోయాడు. ఎవరెవరో కొత్త చుట్టాలు వస్తున్నారు. రామం గదిలోని పుస్తకాలతో కాలక్షేపం చేశాను. శశి కనపడుతుందేమోనని చూశాను. ఆ పగలంతా నాకంటికగపడలేదు.

నాలుగు రోజులు సరదాగా గడుపుదామని వస్తే లేనిపోని ఆలోచనలతో మనసంతా వికాకయిపోయింది. కాస్సేపు కబుర్లాడుదామంటే పరిచయస్తులెవ్వరూ లేరు.

అర్ధరాత్రి అవుతుందేమో. గదిలో ఉక్కగా ఉంది. నిద్రపట్టటంలేదు. తలుపు తెరచుకుని పెరట్లోకొచ్చాను.

తెల్లటి పాలవంటి వెన్నెల. విశాలమైన పెరడు. రకరకాల పూలచెట్లు. ఒకవైపుగా పెద్దవావి. చల్లనిగాలి సన్నగా వస్తుంటే మనసుకెంతో హాయిగా ఉంది. నాకు ప్రక్కగా వేపచెట్టుక్రింద గడ్డిలో కూలబడ్డాను. పూర్ణచంద్రుడు ఆకాశంలో ప్రకాశిస్తున్నాడు. అంతటా నిశ్శబ్దం తారకలు నిశ్చలంగా మెరుస్తున్నాయి. చాలసేపు ప్రకృతి సౌందర్యానికి ముగ్ధుణ్ణవుతూ కూచున్నాను.

దూరంగా, అస్పష్టంగా ఒక ఆకారం కదలివెళ్తున్నట్లు కనపడింది. జాగ్రత్తగా పరకాయించి చూశాను. ఆ ఆకారం దొడ్డి చివరనున్న బావివైపు వెళ్తున్నది. లేచినిలబడి కళ్ళు నులుముకుని గమనించాను.

ఆకారంతోపాటు విషయంకూడా అర్థమై గుండె వేగంగా కొట్టుకోవడం మొదలిడింది. ఒక్క నిమిషం తటాపటాయించి పరుగెత్తాను.

అప్పటికే శశి బావిగోడ ఎక్కబోతుంది. చేయి పట్టుకుని ఇవతలకు లాగేశాను. భయంతో వణుకుతూ నిలబడ్డది.

రెండు నిమిషాలవరకు మాట్లాడలేకపోయాను. కొద్దిగా స్థిమితపడిన తరువాత మాట్లాడాను.

"చూడు శశి నువ్వెంతటి పిరికిపని చేయబూనావో నీకు తెలియదు. నువ్వు చేయబోయే పనివలన మీ అన్నయ్య, మీవాళ్లు ఎంత బాధపడతారో వూహించలేకపోయావు. ఈ పని హర్షించతగినది కాదు. అందువల్ల నీవు సాధించగలిగేదేమీ లేదు. నిన్ను నీవు నాశనం చేసుకుని ఎవరిని ఉద్ధరించినట్లు?"

"రాత్రి రామం మాటలవలన విషయమేమిటో నాకు తెలిసింది,. ఇటువంటి సంఘటనలతో నలిగి, ఆత్మనిగ్రహం కోల్పోయి, చిత్తస్థైర్యం లేక, ఆత్మార్పణ చేసుకున్న అవివేకుల మార్గంలోనే నీవు నడవబోయావు. కాని వారేం చేయగలిగారు.? సమాజాన్నేమయినా మార్చగలిగారా? వారి చావువలన ఏ ఉపయోగం జరిగింది.? ఇతంత విజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ నీవూ అదే పద్ధతి అవలంబించబోయావు."

శశి తలవంచుకుని నిలబడ్డది. చివరకు తడబడుతున్న మాటలనుకూడదీసుకుని అన్నది.

"అన్నయ్యా నేను మూర్ఖురాలనని మీరు అనుకోవద్దు. నాకింతకంటే మార్గాంతరం లేకపోయింది. ప్రకాశం,నేను మనస్ఫూర్తిగా ప్రేమించుకున్నాము. ఇప్పుడు వేరొకరికి నా హృదయంలో చోటివ్వలేను. అన్నయ్యకు తెలిసివుండికూడా పరువు మర్యాద అని నన్ను బలిచేయబోతున్నాడు. ఇటు వంశ మర్యాదకు భంగం కలగకుండా, అటు ప్రేమించినవాడ్ని జీవితాంతం కలిసివుంటానని వాగ్దానాలు చేసి, ద్రోహంచేయకుండా ఉండాలంటే నాకీదారితప్ప వేరే మార్గం స్ఫురించలేదు."

చంద్రుడు మబ్బుచాటుకు మాయమయాడు. తెల్లని వెన్నెలంతా మసక చీకటిగా మారింది. పరిసర ప్రాంతాలన్నీ చీకట్లో అస్పష్టంగా కనపడసాగినై.

"నీవు చదుకున్నదానివి. సమాజాన్ని ధైర్యంగా ఎదుర్కొనగలిగినవారూ, మార్చగలిగినవారూ మీ వంటివారే. ఈ పని పిరికివాళ్ళు చేయతగినది. నీ ప్రేమ గురించి, నీ ఆత్మవిశ్వాసం, కార్యదీక్షత గురించి నాకుతెలుసు. శాశ్వతమైన ప్రేమ ఏదో, తాత్కాలికమైనదేదో నేను నిర్వచించలేను. ఉన్నవి రెండే రెండు మార్గాలు. మొదటిది మీ అన్నయ్య చెప్పినట్లు విని చేసుకోవటం—క్రమేపి అంతా మర్చిపోతావు. కాలానికి ఎదురేదేది ప్రపంచంలో ఏదీ లేదు. కొన్ని రోజులకు అతను కూడ నిన్ను మర్చిపోతాడు. తప్పదు. జరుగుతున్న సంఘటనలే ఇవి. ఇటు మీవాళ్లందరినీ రక్షించినదానివి అవుతావు.

"ఇక రెండవది అసాధారణమైనది. దీనికి ఆత్మ

